PRGI No: TGBIL/25/A0946

విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA
approved by Govt of INDIA, TELANGANA
OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details: 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 76 బుధవారం, అక్టోబర్ 14 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

భారత ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉంది

ఢిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ,

ఢిల్లీ: భారతదేశ ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. ఢిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ, ప్రస్తుతం భారత ఆర్థిక వృద్ధిరేటు 7 శాతంగా ఉందని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులకు భారత్ సరైన గమ్యస్థానం అవుతుందని, డిజిటల్ నైపుణ్యాలు భారత్‌కు గేమ్ ఛేంజ ర్‌గా నిలుస్తాయని అన్నారు.సాధికారతకు శక్తి అనే దృక్పథంతో తాను బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకా నమీ ఫోరమ్‌కు వచ్చానని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. అధికారం ఎవరి చేతిలో ఉందనేది ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనం కోసం దానిని ఎలా వినియోగిస్తున్నారనేదే అసలు ప్రశ్న అని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, డేటా, జ్ఞానం, ఆవిష్కరణలు శక్తి వనరులుగా ఆవిర్భవి ంచాయని, లక్షలాది మందికి అవకాశాలు కల్పించడానికి వాటిని ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. తొలి సారిగా ఈ ఫోరమ్‌ను భారత్‌లో నిర్వ హిం చాలన్న నిర్ణయాన్ని మోదీ స్వాగతించారు. "ఏటా ఈ ఫోరమ్‌లో మనం ఆర్థిక వ్యవస్థ, ఇం ధనం మొదలైన వాటి గురించి చర్చిస్తాం. తొలి సారిగా ఇది భారత్‌లో జరుగుతోంది. మైఖేల్ ఎంచుకున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.

రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే

- నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

- దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
- దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో పీసీసీ అధ్యక్షుడితో కలిసి సమావేశమయ్యారు.

హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమెల్యేలు సైతం పాల్గొన్నారు.రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందేగ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు.నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సామా రామ్మోహన్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారభించడంతోపాటు ఆయా నాయకులతో సమావేశమవుతూ తమ గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు.కార్యాచరణతో ముందుకెళ్లాలిమంత్రులు, ఎమ్మెల్యేలతో గంటకు పైగా జరిగిన సమీక్ష సమావేశంలో పట్టభద్రుల ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని కరవు పరిస్థితులు, విద్యుత్తు కొరత లాంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎక్కడక్కడ తిప్పి కొట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న ఆరు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని, రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్?లు నేతలకు దిశానిర్దేశం చేశారు.

సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్ - 'నో' అని రిప్లై ఇచ్చినా మీ బ్యాంకు ఖాతా ఖాళీ

హైదరాబాద్ :మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకలను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌నకు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్ చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సాప్ ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశీ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు.ఎలా మోసాలు చేస్తున్నారంటేగుర్తుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది.'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్‌ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం స్క్రిప్ట్‌లు ఉంటాయన్నారు. మ అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు.ఆపై ఫోన్‌ను నేరగాళ్లు సులువుగా హ్యాక్ చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు.

ఎన్నికల్లో గెలవలేక రాజ్యంగ సంస్థలపై దండయాత్ర.

ఢిల్లీ, అక్టోబర్ 13: దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ చేస్తున్న నిరసన డ్రామాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తన స్థాయి మరిచిపోయి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో లోక్‌సభ స్పీకర్ రాజీనామా అన్నారని.. ఇప్పుడు సీఈసీ రాజీనామా అంటున్నారని అన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ఆరోపణలు చేస్తున్నారని.. చివరికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గద్దెదిగాలని కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతోందని మండిపడ్డారు.సుప్రీంకోర్టు సీజేఐ రాజీనామా చేయాలనడం శోచనీయమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. వేలాదిగా సుప్రీం కోర్టుకు వెళ్లి న్యాయమూర్తులపై ఒత్తిడి తెచ్చి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలలో గెలవడం చేతగాక రాజ్యాంగ సంస్థలపై దండయాత్ర చేస్తున్నారని విరుచుకుపడ్డారు. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ మానసికస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజల మద్దతు లేకుండా అనేక ఏళ్లుగా వరుసగా ఓడిపోతుంటే దానికి ఎన్నికల సంఘం ఏ విధంగా బాధ్యత తీసుకుంటుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

హైదరాబాద్ :
తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెల ంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవి త డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

సింగరేణిలో 15 రోజుల్లో కారుణ్య నియామకాలు

హైదరాబాద్, అక్టోబర్ 13:
సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా

అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

'చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు'

- హూతీల దాడులపై ట్రంప్ ఫైర్

అమెరికా:సౌదీ అరేబియాపై యెమెన్‌కు చెందిన హూ తీ తిరుగుబాటుదారులు వరుస దాడులకు పాల్పడుతుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హూతీలు చాలా దారుణంగా వ్యవహరి స్తున్నారని, వారి చర్యలు ఏమాత్రం ఆమోద యోగ్యం కాదని వ్యాఖ్యానించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

హరీశ్ రావు మామ హనుమంతరావుకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ :బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మామ మాధవరావు హనుమంతరావుకు సంబంధించిన భూవివాదం కేసులో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలోని 3.22 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందంటూ సెప్టెంబర్ 29న రెవెన్యూ అధికారులు హనుమంతరావుకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈ నోటీసును సవాలు చేస్తూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ పిటిషనర్‌ను ఆ భూమి నుంచి ఖాళీ చేయించడం వంటి చర్యలకు పాల్పడవద్దని ఆదేశించారు.పిటిషనర్ తరఫున సీనియర్ కౌన్సిల్ జె. రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ... తన క్లయింట్ చాలా ఏళ్ల క్రితమే పట్టాదారు నుంచి చట్టబద్ధంగా భూమిని కొనుగోలు చేశారని కోర్టుకు తెలిపారు. ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చి ఈ నోటీసులు జారీ చేశారని వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. అనంతరం కేసు తదుపరి విచారణను నవంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.

బుధవారం,
అక్టోబర్ 14, 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

2

మదన్‌పల్లిలో వైభవంగా

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

● శ్రీ నీలకంఠేశ్వర శివాలయంలో రెండో రోజు ప్రత్యేక పూజలు.. భక్తులతో కిటకిటలాడిన ఆలయం

మక్లూర్, అక్టోబర్ 13: నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం మదన్‌పల్లి గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.
ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులు భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ప్రార్థించారు. ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి.

సమర్థవంతమైన అధికారులతోనే న్యాయం

● సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు
● సమాచార హక్కు చట్టం అమలులో కలెక్టర్ అంకిత్‌కు అవార్డు రావడం అభినందనీయం

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): సమర్థవంతమైన అధికారులతోనే అన్ని వర్గాల వారికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కు పొన్నెకంటి సంజీవ రాజు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భార తిలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు--2026 కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కలెక్టర్ అవార్డు స్వీకరించడం జిల్లాకు గర్వకారణం అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం చూపిన చొరవకు గుర్తింపుకు ఈ పురస్కారం అన్నారు.
సమర్థవంతంగా పనిచేసే అధికారుల వల్లే సామాన్య ప్రజలకు న్యాయం జరిగే అవకాశాలు మెరుగుపడతాయని సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని ఆచరణలో చూపిస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ కు అందిన ఈ అవార్డు భవిష్యత్తులోనూ పారదర్శక పాలనకు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత ప్రోత్సాహాన్నిస్తుందని పొన్నెకంటి సంజీవ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు

హలో మాల.. చలో నిజామాబాద్

పోస్టర్ ఆవిష్కరణ

● మాల ఉపకులాల రిజర్వేషన్లు 8 శాతానికి పెంచాలి: మాల మహానాడు డిమాండ్

ఆలూర్, అక్టోబర్ 13: మాల ఉపకులాల రిజర్వేషన్ల పెంపు, రోస్టర్ పాయింట్ల సవరణ డిమాండ్లతో ఈ నెల 15న నిజామాబాద్‌లో నిర్వహించనున్న భారీ ధర్నాను విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. ఆలూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ఆలూర్ మండల మాల మహానాడు అధ్యక్షుడు అగ్గు క్రాంతి ఆధ్వర్యంలో 'హలో మాల.. చలో నిజామాబాద్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అక్టోబర్ 15, గురువారం ఉదయం 10 గంటలకు నిజామాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మాల మహానాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.
ప్రస్తుతం 5 శాతంగా ఉన్న మాల ఉపకులాల రిజర్వేషన్లను 8 శాతానికి పెంచాలని, రోస్టర్ పాయింట్లను సవరించి 20 పాయింట్లలోపు రెండు రోస్టర్ పాయింట్లు మాల ఉపకులాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.
ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహించే ధర్నాకు మాల సామాజిక వర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా జాయింట్ సెక్రటరీ పెండ ఉదయ్ అరుణ్‌తో పాటు వెంకటేష్, అర్ష హరీష్, సురేష్, రంజిత, సజన్, ప్రదీప్, బంజా జాన్, బాల గంగాధర్, నరేందర్, అంబేద్కర్, రంజిత్, సందీప్, సంతోష్, సురేంద్ర, ప్రణయ్, చోటు, నీలేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్‌లో VB--G RAM G పథకం కార్డుల స్వీకరణ

● గ్రామీణ కార్మికులకు ఉపాధి భద్రతే లక్ష్యం: సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం

నందిపేట్, అక్టోబర్ 13: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించి, కార్మిక కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించే లక్ష్యం తో నందిపేట్ మండల కేంద్రంలో మంగ ళవారం వికసిత్ భారత్--గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పథకానికి సంబంధించిన కార్డు లను సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం స్వీకరి ంచారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి శివతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.కంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టం గ్రామీణ ఉపాధి హామీ వ్యవస్థలో కీలక మార్పులకు దోహదపడనుంది. చట్టంలోని నిబంధనల ప్రకారం అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వరకు వేతన ఉపాధి కల్పించే లక్ష్యం ఉంది.
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొ న్నారు. కార్డుల స్వీకరణ, నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, పథకానికి అర్హులైన కుటుంబాలకు నిబం ధనలపై అవగాహన కల్పించడం అవసరమని ఈ సందర్భంగా సూచించారు.
గ్రామపం చాయతీ, సంబంధిత అధికారులు సమన్వ యంతో పనిచేస్తే ఉపాధి కోరుకునే గ్రామీణ కార్మికులకు పథకం ప్రయోజనాలు సక్ర మంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

దుర్గామాత మండప వంటశాల

నిర్మాణానికి రూ.21 వేల విరాళం

● పూర్వీకుల స్మృత్యర్థం విరాళం అందించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్

నందిపేట్, అక్టోబర్ 13: నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీ శక్తి రూపిణి దుర్గామాత మండపంలో ప్రసాద వంటశాల నిర్మాణానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ తన కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం రూ.21 వేల విరాళం అందజేశారు. పూర్వీకుల ఆత్మ శాంతిని ఆకాంక్షిస్తూ ఈ విరాళాన్ని సమ ర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మచ్చర్ల సాగర్ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ శక్తి రూపిణి దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.
వంటశాల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన మచ్చర్ల సాగర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మండప కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిజామాబాద్‌లో 45 రోజుల పాటు రైల్వే అండర్‌పాస్ మూసివేత


PRESS NOTE

1.నిజామాబాద్ ఆర్టీసీ కంట్రోల్ రూమ్ 99592 26022.
2.పోలీస్ కంట్రోల్ రూమ్ cell- 87126 59700 మరియు Land Line Number 08462-226090.
3.SHO Traffic PS Nizamabad Cell No. 87126 59842.

● కంటేశ్వర్ అండర్‌పాస్ విస్తరణ పనులు.. అక్టోబర్ 16 నుంచి ట్రాఫిక్ మళ్లింపు
● వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి: పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్, అక్టోబర్ 13: నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ రైల్వే అండర్‌పాస్ విస్తరణ పనుల నేపథ్యంలో వాహనదారులకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. దక్షిణ మధ్య రైల్వే చేపట్టనున్న డబుల్ ట్రాక్ పనుల్లో భాగంగా ఎన్టీఆర్ చౌరస్తా నుంచి జెడ్పీ చౌరస్తా, కంటేశ్వర్ బైపాస్ వైపు వెళ్లే మార్గంలోని ఒకవైపు అండర్‌పాస్‌ను అక్టోబర్ 16 నుంచి సుమారు 45 రోజులపాటు మూసివేయనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని నిజా మాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

వాహనాల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు

1ల. నిజామాబాద్ నగరంలోకి వచ్చే వాహనాలకు: ఆర్మూర్, నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, కామారెడ్డి, హైదరాబాద్ వైపు నుంచి నగరంలోకి వచ్చే వాహనాలు కంటేశ్వర్ బైపాస్, మీసేవ కంటేశ్వర్ మీదుగా ఇప్పటికే అందుబాటులో ఉన్న రైల్వే అండర్ పాస్ గుండా ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి కుడివైపు తిరిగి రైల్వే స్టేషన్ ముందుగా బస్టాండ్‌కు వెళ్లవచ్చు.ట

2ల. నగరం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలకు: ఆర్మూర్, కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులు దేవి రోడ్ రైల్వే ఫ్లైఓవర్ మీదుగా దుబ్బ శివాజీ విగ్రహం, దుబ్బ రోడ్డు మార్గంలో ప్రయాణించాలి. దుబ్బ చౌరస్తాలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం వద్ద ఎడమవైపు తిరిగి ఖానాపూర్ చౌరస్తాకు చేరుకోవచ్చు. ప్రత్యామ్నాయంగా అక్కడి నుంచి నేరుగా జీజీ కళాశాల యూ-టర్న్ వరకు వెళ్లి బైపాస్ మీదుగా కంటేశ్వర్ డీఎస్ చౌరస్తాకు చేరుకోవచ్చు.

3. హైదరాబాద్, కామారెడ్డి వైపు వెళ్లేవారికి: ఎన్టీఆర్ చౌరస్తా, కోర్టు చౌరస్తా, పులాంగ్ చౌరస్తా మీదుగా మాధవనగర్ రైల్వే గేట్ దాటి, మాధవనగర్ బైపాస్ నుంచి హైదరాబాద్ రోడ్డుకు చేరుకోవచ్చు.

4ల. బోధన్, బాన్సువాడ, వర్ని వైపు వెళ్లేవారికి: ఈ ప్రాంతాలకు వెళ్లే వాహనాలు యథావిధిగా ప్రస్తుతం వినియోగిస్తున్న మార్గాల్లోనే రాకపోకలు కొనసాగించవచ్చు.

ట్రాఫిక్ ఆంక్షలకు సహకరించాలి
అండర్‌పాస్ విస్తరణ పనులు సుమారు 45 రోజులపాటు కొనసాగనున్న నేపథ్యంలో వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించి ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

అత్యవసర సంప్రదింపు నంబర్లు
ఆర్టీసీ కంట్రోల్ రూమ్: 9959226022
పోలీస్ కంట్రోల్ రూమ్: 8712659700
పోలీస్ కంట్రోల్ రూమ్ ల్యాండ్‌లైన్: 08462-226090
నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ: 8712659842

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

● స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.టీ. భరత్ కుమార్ డిమాండ్

వరంగల్ జిల్లా, విశాలజ్యోతి: వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో జిల్లా ఎన్ హెచ్ యం ఉద్యోగులు మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారుతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు 17వేల మంది ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్డు కెక్కి సమ్మె చేపట్టారు. ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.టి. భరత్ కుమా ర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.అయినప్పటికీ ప్రభుత్వం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉద్యోగ భద్రత న్యాయమైన వేతనాలు సేవ ప్రయోజనాలు వంటి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం వెట్టి చాకిరీ చేపిస్తుందని అన్నారు. ఎన్నో ఏండ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగుల ందరిని కాంటినెంట్ ఉద్యోగుల నుండి డాక్టర్ వరకు నిబంధన ప్రకారం షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్ హెచ్ ఎం 78 క్యాడల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత పిఆర్సి న్యాయమైన వేతనాలు గ్రాస్ శాలరీ వార్షిక ఇంక్రిమెంట్లు రాయల్టీ బోనస్ ఉద్యోగులకు ఆరోగ్య భీమా ఇతర సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ , డాక్టర్ రమ్య, డాక్టర్ హరికృష్ణ , డాక్టర్ మోహన్ రావు ,డాక్టర్ మధు ,డాక్టర్ యశస్విని , నితిన్ రెడ్డి, నూకల అంజి యాదవ్, ఆచంట అబి షేక్, ఎల్ ఎస్ ఎం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌నగర్ దుబ్బా మదర్సా నిర్మాణంపై ఆరోపణలు అవాస్తవం: నిర్వాహకులు

● పిల్లల భవిష్యత్తు, ఇస్లామిక్ విద్యాభివృద్ధే లక్ష్యం.. ప్రజల సహకారంతోనే నిర్మాణం
● నిరాధార ఆరోపణలకు భయపడేది లేదు.. నిర్మాణంపై నిర్వాహకుల స్పష్టీకరణ

నందిపేట్, అక్టోబర్ 13: నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని రాజ్‌నగర్ దుబ్బాలో మదర్సా భవన నిర్మాణంపై నెలకొన్న వివాదానికి సంబంధించి నిర్వాహకులు స్పందించారు. నిర్మాణంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడటం లేదని, ఇప్పటికే ఉన్న మదర్సా పక్కనే కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. పిల్లలకు విద్య అందించడంతో పాటు బాలికలకు ఖురాన్ విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రజల సహకారంతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

పిల్లల భవిష్యత్తే మా లక్ష్యం

మదర్సా నిర్మాణం వెనుక ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు, ఇస్లామిక్ విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా బాలికలకు ఖురాన్ విద్య అందించేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల సహకారం ఉందని పేర్కొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు
మదర్సా నిర్మాణంపై కొందరు వ్యక్తులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని నిర్వాహకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో చేపడుతున్న విద్యా సంబంధిత నిర్మాణాన్ని వివాదాస్పదం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడటం లేదని, తమకు ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు. ఆరోపణలకు భయపడేది లేదని, నిర్మాణ లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

అనుమతులపై స్పష్టత రావాల్సి ఉంది
మరోవైపు, భవన నిర్మాణ అనుమతులు, స్థల వినియోగం తదితర అంశాలపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, సంబంధిత శాఖల పరిశీలనతో వాస్తవాలు వెల్లడికావాల్సి ఉంది. నిర్వాహకులు తమ వాదనను స్పష్టం చేసినప్పటికీ, అనుమతులకు సంబంధించిన అధికారిక వివరాలు

వెలుగులోకి రావాల్సి ఉంది. అధికారుల విచారణ అనంతరం ఈ వివాదంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

జర్నలిస్టులు--పోలీసుల సమన్వయంతోనే సమాజ రక్షణ

● మత్తు పదార్థాల నిర్మూలనకు మీడియా సహకరించాలి.. ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓ కొంగి చంద్రశేఖర్ రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 12 (విశాలజ్యోతి): సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో జర్నలిస్టులు, పోలీసుల మధ్య సమన్వయం కీలకమని ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కొంగి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, నేరాల నియంత్రణకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందిస్తూ సమాజ హితం కోసం జర్నలిస్టులు సహకరించాలని కోరారు.

ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను వ్యక్తిగతంగా పలకరిస్తూ పరిచయం చేసుకున్న ఆయన, పోలీసు వ్యవస్థ పనితీరు, ప్రజా భద్రత, నేరాల నియంత్రణకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి పెనుముప్పుగా మారుతున్న మత్తు పదార్థాల రవాణా, వినియోగం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

ప్రజలకు చేరువగా ఫ్రెండ్లీ పోలీసింగ్

ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను కొనసాగిస్తామని ఎస్‌హెచ్‌ఓ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా ఆర్మూర్ పోలీస్ అధికారులు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని వెల్లడించారు.

ప్రజా భద్రత విషయంలో పోలీసు శాఖకు మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక పోలీసు అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

బేతి అశోక్ బాబుకు రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఘన సన్మానం

వరంగల్, విశాలజ్యోతి: రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబును ఘనంగా సన్మానించారు. రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు రొటేరియన్ సోమ వేణుగోపాల్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ చిరంజీవి చేతన్ శౌర్యకు క్రీడల్లో మరింత రాణించేందుకు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రెడ్‌క్రాస్ సభ్యుడు, రొటేరియన్ తోట సంపత్‌ను, వరంగల్ జిల్లా ఫోటోగ్రఫీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రొటేరియన్ వంగరి వేణుగోపాల్‌ను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ కార్యదర్శి రొటేరియన్ నాయిని అనిల్ కుమార్, జూలూరి కృష్ణమూర్తి, అసిస్టెంట్ గవర్నర్ పోరాడ్ల రత్నాకర్, కుమారస్వామి, కోరే చంద్రమౌళి, కొడం రాజేందర్ సుంకనపల్లి శ్రీనివాస్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించడం, ప్రతిభావంతులకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు శుభవార్త

- **ఒక్కొక్కరికి రూ.1,53,912 లాభాల వాటా 38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులకు లబ్ధి**
- **29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్**
- **సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తాం**
- **పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల సమస్యలకు 15 రోజుల్లో పరిష్కారం**
- **కార్మికుల సమస్యల పరిష్కారానికి మానవీయ దృక్పథం**
- **సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త బొగ్గు బ్లాక్‌లు**

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): ???సింగరేణి బొగ్గు గని కార్మికులకు దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులకు లాభాల వాటా కింద ఒక్కొక్కరికి సగటున రూ. 1,53,912 చెల్లించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ప్రకటించారు. మొత్తం 38,737 మంది పర్మినెంట్ ఉద్యోగులు ఈ నిర్ణయంతో ప్రయోజనం పొందనున్నారని, 29717 మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500 చొప్పున దసరా బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు లాభాల వాటాగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ఏడాది సింగరేణి ఆర్జించిన 1754 కోట్ల నికర లాభాల్లో 34 శాతం అంటే 596 కోట్ల రూపాయలను లాభాల వాటాగా కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు రూ. 5,500 బోనస్ అందించామని ఈ ఏడాది కూడా అదే మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించినట్లు వివరించారు. సింగరేణి ఉద్యోగ కార్మికులకు సొంతింటి కల సాకారం

సింగరేణి ఉద్యోగులు, కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తామని కార్మికుల సంక్షేమం వారి కుటుంబాల భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఇప్పటి వరకు మైనింగ్ చేపట్టని ప్రాంతాలను గుర్తించి అక్కడ ఇళ్ల నిర్మాణానికి అనువైన లేఅవుట్లు సిద్ధం చేయాలని తెలిపారు. మిశ్రమ ఆర్థిక విధానాలను ప్రోత్సహించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించిన భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట నెహ్రూ హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సింగరేణి నుంచి రెవెన్యూ శాఖకు తిరిగి అప్పగించిన 5,774 ఎకరాల భూముల్లో 4,500 ఎకరాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదలకు పట్టాల రూపంలో అందించారు. మిగిలిన సుమారు 1,250 ఎకరాలకు సంబంధించి జీవో నంబర్ 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించామని తెలి పారు. సింగరేణిలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 డిపెండెంట్ ఆర్డర్లు, ఇతర చట్టపరమైన ప్రక్రియలను రాబోయే 15 రోజుల్లో పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేయాలని ఆదేశించినట్టు తెలిపారు. కార్మికుల పేర్ల మార్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 136 నుంచి గరిష్ఠంగా 170 మంది సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించామని ఇందుకోసం ఏర్పాటు చేసిన సింగరేణి అధికారుల కమిటీ సిఫార్సుల ఆధారంగా తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా నిర్ణీత రోజున మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఆయా ఆసుపత్రుల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి వీలైనంత ఎక్కువ మంది కార్మికులకు ప్రయోజనం కలిగేలా మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాలతో విధులకు హాజరుకాక ఉద్యోగాలు కోల్పోయిన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వన్‌టైమ్ ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని మానవీయంగా వ్యవహరించాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశమని భట్టి విక్రమార్క వివరించారు.

బతుకమ్మ వేడుకల్లో మహిళలకు షి టీం భద్రత

● జిల్లా ఎస్పీ నితికా పంత్,

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, విశాలజ్యోతి: బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ జిల్లాఎస్పీనితికా పంత్, ఆదేశాల మేరకు జిల్లా షీటీమ్ బృందం ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది. ఆసిఫాబాద్ పట్టణంలోని బతుకమ్మ వేడుకలు నిర్వహించే ప్రాంగణంతో పాటు బెస్తవాడ, బనారవాడ,మేకల వాడ కాలనీలలో షీటీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా ఏర్పాటు చేశారు. మహిళలను వేధించడం,ఈవ్ టీజింగ్‌కు పాల్పడటం వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతూ,రద్దీగా ఉండే ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. మహిళలుఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా,ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని,తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను అశీ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పోలీసులు సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీశీ బృంది పాల్గొన్నారు.

స్క్రాప్ షాపు దోపిడీ కేసులో మరో నిందితుడి అరెస్ట్

● రూ.25 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్ల దోపిడీ కేసులో పోలీసుల పురోగతి

చేవెళ్ల అక్టోబర్ 13 విశాల జ్యోతి న్యూస్ ప్రతినిధి శ్రీపాల్

శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ వంతెన సమీపంలో జరిగిన స్క్రాప్ షాపు దోపిడీ కేసులో పోలీసులు మరో నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో మహమ్మద్ అజహర్ ఉద్దీన్ (30)ను అక్టోబర్ 13న షాహీన్ నగర్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో మహమ్మద్ రబ్బానీని అక్టోబర్ 9న అరెస్టు చేయగా, మరో నిందితుడు మహమ్మద్ సోహైల్ ఖురేషీ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

కత్తితో బెదిరించి దోపిడీ

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 8, 2026న తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు పాత స్క్రాప్ సామగ్రిని విక్రయించే నెపంతో ఫతేపూర్ వంతెన సమీపంలోని స్క్రాప్ షాపులోకి ప్రవేశించారు. అనంతరం అక్కడ ఉన్న వారిని కత్తితో బెదిరించి రూ. 25 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లను బలవంతంగా దోచుకున్నారు. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ లేని నల్లటి హోండా యాక్టివా స్కూటర్‌పై అక్కడి నుంచి పరారయ్యారు.నిందితుడి వాంగ్మూలంతో కీలక వివరాలుఈ కేసులో భాగంగా అరెస్టయిన మహమ్మద్ అజహర్ ఉద్దీన్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తు న్నట్లు, బాలాపూర్‌లోని షాహీన్ నగర్, సైఫ్ కాలనీకి చెందిన వ్యక్తిగా పోలీసులు వెల్లడిం చారు. పోలీసుల ప్రకారం, నేరంలో తన వాటాగా వచ్చిన రూ. 5,000ను వ్యక్తిగత ఖర్చుల కోసం వినియోగించినట్లు అతడు వాంగ్మూ లంలో తెలిపాడు. మిగిలిన నగదు, మొబైల్ ఫోన్లు తన సహచరుడి వద్ద ఉన్నట్లు పేర్కొ న్నాడు.పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపుఈ కేసులో మరో నిందితుడు మహమ్మద్ సోహైల్ ఖురేషీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. దోచుకున్న నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 479/2026 కింద భారతీయ న్యాయ సంహిత బి. ఎన్.ఎస్ సెక్షన్లు 309(6), 3(5) ప్రకారం కేసు నమోదైంది.

ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు

చేవెళ్ల ఏసీపీ బి. కిషన్ మార్గదర్శకత్వంలో, చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి. రుద్వీర్ కుమార్, చేవెళ్ల డివిజన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎల్. సమరం రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ బృందం నిందితుడి అరెస్టులో కీలక పాత్ర పోషించింది.

ఈ ఆపరేషన్‌లో ఏఎస్ఐ నాగిరెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు నాగభూషణ్, యాదగిరి, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు చెందిన కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, హోంగార్డు రమేష్ పాల్గొన్నారు.కేసును ఛేదించడంలో వేగంగా చర్యలు తీసుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు అభినందించారు.

బరువు తగ్గాలంటే నీరే తాగాలా డైట్ సాఫ్ట్

డ్రింక్స్‌తోనూ ఫలితం అధ్యయనంలో వెల్లడి

సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలో బరువు తగ్గించే ఆహార ప్రణాళికలు, ఛాలెంజ్‌లు విస్తృతంగా ప్రచారంలో ఉంటున్నాయి. బరువు తగ్గేందుకు చాలా పద్ధతులు కేలరీలను తగ్గించడం లేదా కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండడంపై దృష్టి పెడుతున్నాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. బరువు తగ్గించే క్రమబద్ధమైన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటే, డైట్ సాఫ్ట్ డ్రింక్స్ కూడా నీటితో సమానమైన ఫలితాలను అందించే అవకాశం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ ప్రచురించిన ఈ అధ్యయనంలో, దీర్ఘకాలికంగా బరువు తగ్గేందుకు డైట్ సాఫ్ట్ డ్రింక్స్ దాదాపు నీటితో సమానమైన ఫలితాలను ఇచ్చినట్లు వెల్లడైంది. కేలరీలు లేని లేదా తక్కువ కేలరీలు కలిగిన స్వీటెనర్లతో తయారుచేసే పానీయాలపై ఇప్పటివరకు నిర్వహించిన పరిశోధనల్లో ఇది అత్యంత సుదీర్ఘమైన, సమగ్రమైన యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంగా పేర్కొన్నారు.

ఎన్‌ఎన్‌ఎస్ లేదా డైట్ పానీయాలు..

నాన్ న్యూట్రిటివ్ స్వీటెనర్స్ (ఎన్‌ఎన్‌ఎస్) అనేవి చక్కెరకు ప్రత్యామ్నాయంగా పానీయాలు, ఆహార పదార్థాల్లో ఉపయోగించే తక్కువ లేదా సున్నా కేలరీల తీపి పదార్థాలు. 104 వారాల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్‌లో, దీర్ఘకాలిక బరువు నిర్వహణ కోసం ఎన్‌ఎన్‌ఎస్ పానీయాలు లేదా డైట్ పానీయాలు నీటితో సమానమైన ఫలితాలను అందించినట్లు వెల్లడైంది. ముఖ్యంగా అసిసల్ఫేమ్ పొటాషియం (అసిసల్ఫేమ్-కె), ఆస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి స్వీటెనర్లు కలిగిన పానీయాలను పరిశీలించారు. ఈ పరిశోధన బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ లో ప్రచురితమైంది. అధిక బరువు లేదా ఊబకాయ సమస్యలు ఎదుర్కొంటున్న 493 మంది పెద్దలు ఈ పరిశోధనలో పాల్గొన్నారు. వీరికి క్రమబద్ధమైన ప్రవర్తనా ఆధారిత బరువు నిర్వహణ కార్యక్రమాన్ని అమలు చేశారు. యాదృచ్ఛిక పద్ధతిలో పాల్గొన్నవారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి రోజూ నీరు, మరో బృందానికి మార్కెట్లో అందుబాటులో ఉన్న డైట్ పానీయాలను అందించారు.

ఈ పానీయాల్లో ఉపయోగించిన స్వీటెనర్ల పరిమాణం యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ అథారిటీ (ఈఎఫ్‌ఎస్‌ఏ) నిర్దేశించిన భద్రతా పరిమితులకు లోబడి ఉంది.మెరుగ్గా ఫలితాలు..

మెదక్‌లో చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం.. రజక సంఘం ఆందోళన

మెదక్ అర్బన్, అక్టోబర్ 13: మెదక్ పట్టణంలో తెల్లవారుజామున చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం కావడం కలకలం రేపింది. ఈ విషయం తెలుసుకున్న రజక సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో విగ్రహం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన నేపథ్యంలో సీఐ మహేష్ ఆధ్వర్యంలో విగ్రహం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసనకారులు సంయమనం పాటించాలని సీఐ సూచిం చారు. ఘటనపై పోలీసు దర్యాప్తును త్వరి తగతిన పూర్తి చేసి బాధ్యులను గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. విగ్రహం ధ్వంసం ఘటనపై రజక సంఘం నాయకులు పోలీసుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. విగ్రహం వద్ద సరైన కోణంలో సీసీ కెమెరాలు లేకపోవడం, అందుబాటులో ఉన్న కెమెరాలు ఘటనను స్పష్టంగా గుర్తించే విధంగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఢిల్లీ వదిలి వెళ్లొద్దు - టీ కాంగ్రెస్ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్ దేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగా పెను దుమారం రేపుతున్నవేళ, ఢిల్లీ ఆందోళనల్లో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరసనల తర్వాత ఢిల్లీలోనే ఉండాలని ఏఐసీసీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ ఆదేశాలతో రాష్ట్ర నాయకత్వం అక్కడే ఉంది. దీంతో ఈ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసే దిశగా ఇండియా కూటమి అడుగులు వేస్తోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్?తో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్లారు. ఆందోళనలు మరికొన్ని రోజులు జరిగే అవకాశం ఉన్న కారణంగా వెళ్లిన వారంతా అక్కడే ఉండాలని సీఎం, పీసీసీ చీఫ్ ఆదేశించారు. మరోవైపు సోమవారం

నిర్వహించిన ఇండియా కూటమి ర్యాలీలో లాఠీఛార్జ్, తొక్కిసలాట చోటు చేసుకుంది. పలువురు తెలంగాణ రాష్ట్ర నేతలు కిందపడటంతో స్వల్ప గాయాలయ్యాయి. ఢిల్లీలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు తరలివెళ్లారు. ర్యాలీకి ముందు తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మరో స్వాతంత్ర్య పోరాటం స్థాయిలో ఉద్యమించాలని సూచించారు. అనంతరం ఇండీకూటమి నేతృత్వంలో ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కట్టుదిట్టమైన 5 అంచెల భద్రత ఉన్నప్పటికీ ఇండియా కూటమి ఆధ్వర్యంలో కొనసాగిన నిరసన ప్రదర్శన రెండు పోలీసు బార్ఖండ్లను దాటుకుని ముందుకు వెళ్లింది. దీంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న పోలీసులు ఒక్కసారిగా తమ లాఠీలకు పని చెప్పారు. దీంతో ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి నాయకులు కార్యకర్తలు ఎక్కడికి అక్కడ పరుగులు తీయడం మొదలుపెట్టారు. దీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు కింద పడడంతో వారిని తొక్కుకుంటూ వెళ్లారు. ఊపిరి ఆడని పరిస్థితుల్లో కొంతమందిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించారు. రాష్ట్రానికి చెందిన రహదారులు, భవనాల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, మరో ఇద్దరు నాయకులు తోపులాటలో కింద పడ్డారు. వెంటనే అప్రమత్తం అయిన ఎన్ఎస్‌యూఐ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కిందపడ్డ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకొచ్చారు. తాము మళ్లీ చెప్పేంత వరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా హైదరాబాద్‌కు వెళ్లొద్దని సూచించారు.

రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు

హైదరాబాద్, అక్టోబర్ 13: తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ చెప్పారని తెలిపారు. అలైన్‌మెంట్ ఖరారు కాకుండా భూ సేకరణ చేస్తే చట్టవిరుద్ధమని కేంద్ర మంత్రి చెప్పారని సబిత తెలిపారు. ఏ ఉద్దేశంతో బహదూర్‌గూడ భూములను తీసుకున్నారని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. కొండగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుమూలలా వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారని మాజీ మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భూదాహం ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్వాల్ గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రోడ్డు ఎందుకు వేస్తున్నారని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని విమర్శించారు.

డీఎస్సీ-2008 నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, అక్టోబర్ 13: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించింది. జీవో నంబర్ 28ను ప్రభుత్వం సవరించిన విధానాన్ని తప్పుబడుతూ హైకోర్టులో డీఎస్సీ అభ్యర్థులు, బీఈడీ అభ్యర్థులు మూడు పిటిషన్‌లను దాఖలు చేశారు. వీటిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. ఈ మూడు పిటిషన్లను డిస్మిస్ చేస్తూ తీర్పు ఇచ్చింది. 2008 డిసెంబర్ నాటి అసలు నోటిఫికేషన్ ప్రకారమే ఋాజ-2008 ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. మరోవైపు నోటిఫికేషన్ విడుదలైన తరువాత జీవో నంబర్ 28ను జారీ చేసి రూల్ 7కు ప్రొవిజన్ జోడించడం సరైంది కాదని బీఈడీ అభ్యర్థులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే తెలంగాణ, ఏపీ విడిపోయిన తర్వాత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియాకాలను కొనసాగించాయని, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చాయని.. ఈ పరిస్థితుల్లో జీవో నంబర్ 28ను సవరించడం అంశంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ.. మూడు రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.

సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్ - 'నో' అని రిప్లై ఇచ్చినా మీ బ్యాంకు ఖాతా ఖాళీ

హైదరాబాద్ : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకులను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌నకు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్? చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సాప్? ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు. ఎలా మోసాలు చేస్తున్నారంటేగుర్తుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ

లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది. 'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్‌ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం స్క్రిప్ట్‌లు ఉంటాయన్నారు. మనం వాటికి సమాధానంగా 'నో' అని పంపిస్తే అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు. ఆపై బాధితుల ఫోన్?ను నేరగాళ్లు సులువుగా హ్యాక్? చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు. "తెలియని నంబర్ల నుంచి బ్యాంకు ఖాతా సొమ్ము డెబిట్ అయ్యిందంటూ సందేశం పంపుతారు. ఒక వేళ మీరు కాకపోతే 'నో' అని రిప్లై ఇవ్వమంటారు. కంగారులో 'నో' అని రిప్లై ఇస్తే ఫోన్ హ్యాక్ చేస్తారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును ఖాళీ చేస్తారు. ఇలాంటి సందేశాలకు రిప్లై ఇవ్వొద్దు. ఆ నంబర్లను బ్లాక్ చేయాలి" - వీసీ సజ్జనర్, హైదరాబాద్ సీపీ'ఎస్, నో' సందేశాలు పంపితే బ్లాక్ చేయండిఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలియని ఫోన్ నంబర్ల నుంచి బ్యాంకులకు సంబంధించిన లావాదేవీల పేరిట సందేశాలు వస్తే అవి సైబర్ నేరగాళ్లకు సంబంధించినవి కావొచ్చని సీపీ అన్నారు. వీటికి స్పందించకపోవడమే మేలని సూచించారు. 'ఎస్, నో' వంటి పదాలను పంపే సంబంధిత నంబర్లను బ్లాక్ చేయాలని చెప్పారు. అనుమానం ఉంటే అధికారిక కస్టమర్ కేర్ నంబరుకు ఫోన్ చేసి పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలన్నారు. మోసపోయినట్టు గుర్తిస్తే 1930 నంబరుకు కాల్? చేయాలని

మరో రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో ఈనెల 15 నుంచి 18 తేదీల మధ్యలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడనున్నట్లు వెల్లడించింది. దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమలో కూడా వర్షాలు కురిసే అవకాశమున్నట్లు స్పష్టం చేసింది. అత్యంత పొదుపుగా వాడుకోండిఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర పరిస్థితులు నెలకొన్నందున జల, ఇంధన వనరులను అత్యంత పొదుపుగా వాడుకోవాలని రైతులకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్?నినో నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ సంజయ్ జాజు రైతులు, కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోమంచి నీటి ఎద్దడి, ఆహార ధాన్యాలు, పశువులకు దాణా కొరత ఎదుర్కోవడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. యాసంగిలో వరి, పత్తి పంటలకు దూరంగా ఉండాలని ఆరుతడి, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు. 20 శాతం లోటు వర్షపాతంగత వర్షాకాలంతో పోల్చితే ఈసారి సుమారు 20 శాతం లోటు వర్షపాతం

నమోదైందని సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. కృష్ణా బేసిన్?లో 270 టీఎంసీల్లో కేవలం 80 టీఎంసీలు గోదావరి బేసిన్‌లో 150 టీఎంసీల్లో 100 టీఎంసీలే వచ్చాయన్నారు. వ్యవసాయానికి నీరిచ్చే పరిస్థితి లేదని రానున్న 10 నెలలు తాగునీటి సరఫరాకే ప్రాధాన్యమిస్తామన్నారు. విద్యుత్ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడా అందుబాటులో లేదని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్ నవీన్ మిత్తల్ పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 25 శాతం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోందన్నారు. మరోవైపు రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు.

తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్.. డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం

ఢిల్లీ, అక్టోబరు 13 : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి (మంగళవారం) ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై మాట్లాడారు. ఎల్బీనగర్ - హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన ప్రతిపాదనకు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో చీ‌ఎ 167ఎపై తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు అనుసంధానం జరిగితే, రవాణా వ్యవస్థ, పర్యాటకం మెరుగుపడనుందని కోమటిరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ - శ్రీశైలం చీ‌ఎ 765పై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడంపై నూతన డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రమంత్రి ఆదేశించారు. పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్‌వేలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. హైదరాబాద్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. సేతు బంధన్ పథకం ద్వారా 3 ఆర్‌ఓబీలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. తెలంగాణలో 34 పనులకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయాలని కోమటిరెడ్డి కోరగా కేంద్ర అధికారులను నితిన్ గడ్కరీ ఆదేశించారు. పుల్లూరు - అలంపూర్ - జట్రపోలు - పెంట్లవెల్లి - కొల్లాపూర్ - లింగాల - అచ్చంపేట - డిండి - దేవరకొండ - మల్లేపల్లి - నల్గొండ రాష్ట్ర హైవేలను జాతీయ హైవేలుగా మార్చాలని కోమటిరెడ్డి కోరడంతో సానుకూలంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.

పత్తి ధర పైపైకి..కేసముద్రంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.9,111

కేసముద్రం(మహబుబాబాద్): పత్తి సీజన్ ఆరంభంలోనే ధరలు ఎగబాకుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సోమవారం పత్తి గరిష్ఠంగా క్వింటాకు రూ.9111 ధర నమోదు కావ డం విశేషం. ఈ మార్కెట్‌కు 30 మంది రైతులు 75 బస్తాల్లో పత్తి తీసుకురాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం'లో పత్తి క్వింటాకు గరిష్ఠంగా రూ.9111, కనిష్ఠంగా రూ.5611, సగటున రూ.9011 ధరల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు గత వారం రోజులుగా పత్తి రాబడు లు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈనెల ఆరంభం నుంచి నిన్నటి వరకు పత్తి సగటు ధర రూ.8200 నుంచి రూ.8700 మధ్యనే ఉండ గా.. తాజాగా రూ.9011 నమోదు కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయంలో పత్తి రూ.7400 నుంచి రూ.7600 మధ్యనే ఉండగా ఆ సమయంలో భారత పత్తి సంస్థ(సీసీఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) రూ.8110తో రైతుల పత్తిని కొనుగోలు చేశారు. ఉండడంతో సీసీఐ కొనుగోళ్లు ఈసారి ఉండే అవకాశం కనిపించడంలేదు.

రైతు డిస్కమ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో 17 జారీ

హైదరాబాద్ :తెలంగాణలో రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కమ్' ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 17పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను దూరం చేసే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, రైతుల అభ్యంతరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ విమర్శించారు. "రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనం. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, అన్నదాత మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర?" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ

జీవో ప్రకారం 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 ఎత్తిపోతల పథకాలతో పాటు ఎవీఔూదీ, మిషన్ భగీరథ కనెక్షన్లు కలిపి మొత్తం 30,62,853 కనెక్షన్లను కొత్త డిస్కమ్‌కు బదిలీ చేస్తున్నారని హరీశ్ రావు తెలిపారు. ఇంత పెద్ద వ్యవస్థను కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు కేవలం 25 శాతం థర్మల్ విద్యుత్‌ను కేటాయించి, 58 శాతం సౌర, మిగిలింది జల విద్యుత్‌పై ఆధారపడటం అవివేకమన్నారు. సౌర విద్యుత్ పగలు మాత్రమే అందుబాటులో ఉంటుందని, జల విద్యుత్ ఏడాదిలో మూడు, నాలుగు నెలలే లభిస్తుందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందని సందేహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడే సంస్థపై అప్పులు, బకాయిల భారం మోపడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తే రైతుల కరెంట్ కష్టాలు తీరవని, వెంటనే జీవో 17ను వెనక్కి తీసుకుని, ఉచిత విద్యుత్ కొనసాగింపుపై రాతపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.